విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 26, డిసెంబర్ 2022

పింఛన్ల రదు...అన్యాయం

విశాలాంధ్ర-పుట్టపర్తి: నిబంధనలు ఆంక్షలు పేరుతో పేదలకు ఇస్తున్న పింఛను రద్దు చేయడం అన్యాయమని టిడిపి రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. ఆదివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 3000 పెన్షన్ ఇస్తామని చెప్పి ఇప్పుడు ఉన్న పెన్షన్లను నిబంధనలు పేరుతో రద్దు చేయడం వల్ల పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో దాదాపు 8600 మంది పింఛన్లు తీసి వేశారన్నారు. పింఛన్లు పొందుతున్న వారిలో పేదవారైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిబంధనలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణతో పాటు బాధ్యతలు నేర్పిస్తుంది

విశాలాంధ్ర-తనకల్లు: వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలకు కలిగే నష్టాలను వివరించి చైతన్యవంతులను చేసే బాధ్యత

ప్రతి కార్యకర్తపై ఉందని కదిరి నియోజకవర్గ సమన్వయకర్త కందికుంట తెలిపారు. మండల కేంద్రంలోని పీవీకే ఫంక్షన్ హాల్ లో కుర్లి కోట మాజీ సర్పంచ్ కొడవల మస్తాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కందికుంటకు పార్టీ శ్రేణులు కార్యకర్తలు క్రేన్ తో ఏర్పాటు చేసిన గజమాలతో ఘన స్వాగతం పలికి ర్యాలీగా ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులపై విమర్శలతో పాటు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వీటిని మానుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు అయినా అసత్య ప్రచారాలలో ఒక్కదానినైనా నిరూపించలేకపోయారన్నారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, అభివృద్ధి పథంలో నడపడానికి బాధ్యతలతో కూడిన పద్ధతులను నేర్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, రాజారెడ్డి, కోటిరెడ్డి, చిన్నప్ప, చంద్రప్ప, మహిళా మండలి నాయకురాలు సరోజమ్మ, ఇందిరమ్మ, సీనియర్ నాయకులు శంకర్ నాయుడు, మహబూబ్ బాషా, ఆనంద రెడ్డి, గేమే నాయక్, తండా సర్పంచ్ కాంతమ్మ, శోభారాణి, ప్రభాకర్ రెడ్డి తో పాటు 17 పంచాయతీల నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వేల్పుమడుగు తిమ్మారెడ్డి మృతికి సంతాపం

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని వేల్పుమడుగు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి తండ్రి తిమ్మారెడ్డి(78) శనివారం రాత్రి మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి చనిపోయిన తిమ్మారెడ్డి కొడుకు రామచంద్ర రెడ్డి తో ఫోన్లో పరామర్శించి తండ్రి ఆత్మకు శాంతి చేకూరాలని తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు నాయకులు తిమ్మారెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి వైఎస్సార్సీపీ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. మధుసూదన్ రెడ్డి, మండల ఎంపిపి కరణం పుష్పావతి, జడ్పీటీసీ హనుమంతు, మండల కన్వీనర్ బసన్న, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి, హవలిగి భరత్ రెడ్డి, ఆర్.కొట్టల సర్పంచ్ జయసింహ, గడేకల్ సర్పంచ్ ఉమాశంకర్, అశోక్ రెడ్డి, హంపయ్య, కడదర బెంచి రవి కుమార్ అశోక్ రెడ్డి, రామాంజనేయులు పెద్దయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా వాజ్ పేయి జయంతి

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని బిజెపి మండల కన్వీనర్ పొట్టే గంగాధర్ నివాసంలో ఆదివారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీప్రధాని,భారతరత్న, అటల్ బీహార్ వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలవేసి, 98 జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల కన్వీనర్ పొట్టే గంగాధర్ మాట్లాడుతూ అయన చేసిన సేవ భారతదేశం కోసం చేసిన కృషిని తెలియజేశారు. ఆయన ఆశయాలు కొనసాగిస్తూ నేటి భారత ప్రధాని నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని కరోణ కష్టకాలంలో రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యునికి ఐదు కేజీలు చొప్పున 2023 డిసెంబర్ వరకు ఉచితం బియ్యం అందించాలని నిర్ణయం తీసుకోవడం ప్రతి ఒక్క భారతీయునికి గర్వకారమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉపాధ్యక్షులు కేఎస్ రఘువీరాచారి,ప్రధాన కార్యదర్శి చింత చౌడయ్య,ఎస్. సి మోర్చ అధ్యక్షుడు కే.వేణుగోపాల్, కిసాన్ మోర్చా మురళీ కృష్ణ, ఎస్.టి మోర్చ రామ్మోహన్,ఓబీసీ మోర్చ రంగస్వామి, కార్యదర్శి నరసింహులు, ముని, రవినాథ్, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయలచెరువు గ్రామానికి చెందిన విశ్రాంత,ఆర్టీసీ డ్రైవర్ కాజా హుస్సేన్ మక్కాకు వెళ్లి అక్కడే మరణించిన సంగతి విధితమే. విషయం తెలుసుకున్న రాయల చెరువు వైసిపి సమన్వయకర్త తలారి నగేష్ ఆదివారం మృతి చెందిన కాజా హుస్సేన్ ఇంటి వద్దకు వెళ్లి భార్య మాలన్ బి, కుమారులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారికి పార్టీ తరఫున అన్ని విధాల అండగా ఉంటామని తెలియజేశారు. పరామర్శించిన వారిలో వైఎస్ఆర్సిపి నాయకులు మోటుపల్లి రవికాంత్,జెసి రషీద్,ఉపేంద్ర గౌడ్,ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్ ,ఏసీ వెంకటనారాయణ, రంగా, జిలాన్, డ్రైవర్ భాష, మస్తాన్, హాజీపిర, వైసిపి కార్యకర్తలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

విశాలాంధ్ర-ఉరవకొండ: నియోజకవర్గం వజ్రకరూరు మండలం పి సి ప్యాపిలి గ్రామ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుంతకల్లు పట్టణానికి చెందిన శ్రీకాంత్ (29), అశోక్ (30) అనే వ్యక్తులు మృతి చెందారు. మృతి చెందిన ఇద్దరు ఉరవకొండ నుంచి గుంతకల్ కు ఆటోలో వెళుతుండగా గుంతకల్ నుంచి ఉరవకొండ కి వస్తున్న ఐచర్ వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద స్థలాన్ని పోలీసులు పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

ఉండబండ ఉరుసుకు దర్గ ముస్తాబు

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని ఉండబండ గ్రామంలో శ్రీ హజరత్ సయ్యద్ నాగు దాదా వారి ఉరుస ఉత్సవాలు ఈనెల 26, 27న మంగళవారం హజ్రత్ సయ్యద్ ముహమ్మద్ నాగూరు దాదా వారి ఉసుర గ్రామస్తుల సహకారంతో అత్యంత అంగరంగ వైభవం గ్రామంలో జరుగును అని భక్త మండలి గ్రామ ప్రజలు ఆదివారం తెలిపారు.

ఏసుక్రీస్తు జీవితం స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-రాప్తాడు: సద్గుణం, విశ్వాసంతో కూడిన జీవితాన్ని గడపడానికి ఏసుక్రీస్తు జీవితం స్ఫూర్తిదాయకమని టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని డాన్ బోస్కో చర్చిలో ఆదివారం ఫాదర్ లూయిస్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సర్పంచ్ సాకే తిరుపాలు, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు జూటూరు రామకృష్ణ, నాయకులు మూలింటి బీరన్న, ఉప్పరపల్లి రాముడు రాజలింగం, నాగరాజు తదితరులు ఉన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండలో క్రిస్మస్ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఉన్న సిఎస్ఐ చర్చిలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చర్చి యొక్క అభివృద్ధికి తమ వంతు సహాయంగా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.(శ్రీ సత్యసాయి జిల్లా)

నల్లచేరువు రూరల్: మండల కేంద్రంలోని సి.ఎచ్.ఐ చర్చిలో ఫాస్టర్ జాషువా నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు, క్రీస్తుయొక్క జనన విశిష్టత వివరించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఫాస్టర్ జాషువా మాట్లాడుతూ జీసస్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకొంటూ బోధనలు ఆచరించాలని తెలిపారు. వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దశరథ నాయుడు, రమణా రెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ, ఉద్దేహాళ్, గోనెహాళ్, బొమ్మనహాళ్, దేవగిరి, ఎల్బీనగర్ తదితర గ్రామాల్లోని ఆదివారం క్రిస్టియన్ సోదరులు చర్చిలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవగిరి చర్చిలో వైకాపా నాయకుడు డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రేమా దయా శాంతి మార్గాన్ని చూపిన ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఆయా చర్చిల్లో క్రిస్మస్ కేక్ ను కట్ చేసి చర్చి పెద్దలకు తినిపించారు. చర్చల్లో ఏసుక్రీస్తు జీవిత చరిత్రను వివరించారు చర్చి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చర్చి సభ్యులు వైకాపా నాయకుడు రాజ్ కుమార్ ను పలువురిని సన్మానించారు.

యాడికి : మండల కేంద్రంలోని అగాపే ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం క్రైస్తవ సోదరులు యేసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మండలంలోని అగాపే ప్రార్థన మందిరంలో అగాపే వ్యవస్థాపకుడు బత్తుల ప్రసాద్ ఏసుక్రీస్తు నామాన్ని స్మరిస్తూ క్రైస్తవులకు పవిత్రమైన చర్చిలో బైబిల్ నందు అంశాలతో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు పాస్టర్ బత్తుల ప్రసాద్ బైబుల్లోని అంశాలను ఉపన్యాసం చేయడంతో శ్రద్ధగా భక్తితో విని దేవుని కృపకు పాత్రులయ్యారు. అనంతరం వచ్చిన భక్తులకు,గ్రామ ప్రజలకు అన్నదానం నిర్వహించారు.

రాయదుర్గం టౌన్: పట్టణంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్య సహాయ మాత ఆలయం బి టి పి రోడ్డు నందు శనివారం రాత్రి భక్తాదులు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి ఆదివారం ఉదయం దివ్య బలి పూజతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. హిందువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కన్యకామాత మేరీమాతకు మొక్కుబడిగా ప్రత్యేక ప్రార్థనలు గావించి, బిడ్డ పుట్టాలని ప్రత్యేకంగా దంపతులు సిద్ధి, సునీత వీరు భక్తాదలకు భోజన సదుపాయం కల్పించారు. పట్టణంలోని ఏ ప్రాత, గంట చర్చి, హెూసన్న. తదితర చర్చిలందు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో భక్తాదులు ప్రార్థన నిర్వహించారు. ఆయా చర్చల నందు రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొని ప్రత్యేక అభినందనలు

తెలియజేశారు. అలాగే రాజీంగ్ గాంధి కాలనీలో ఉన్న జీసస్ కాలింగ్ మినిస్ట్రీస్ చర్చిలో ఫాథర్ సల్మాన్ హంపన్న ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

తాడిపత్రి: పట్టణంలోని పలు చర్చిలలో ఆదివారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ జాన్సన్ పాల్గొన్నారు. పాస్టర్ క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పిల్లలతో ఆనందం పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవులకు సంవత్సరానికి ఒక్కసారి వచ్చే ఒకే ఒక్క పండుగ క్రిస్మస్ పండుగను ప్రత్యేక శ్రద్ధతో ప్రార్థనలు చేసి దేవుని వేడుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు పిల్లలు పాల్గొన్నారు.

కమలమ్మకు శ్రద్ధాంజలి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: సామాజిక ఉద్యమాల కుటుంబాలకు చెందిన పథకమూరు కమలమ్మకు ఆంధ్రప్రదేశ్ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యాంసుందర్ శ్రద్ధాంజలి ఘటించారు. శ్యాంసుందర్ కమలమ్మ తనయులకు మిత్రుడు ఆ కుటుంబంతో ఉన్న అనుబంధం.సామాజిక బాధ్యత తో ఆ కుటుంబం పని చేసిన తీరుకు న్యాయమూర్తి దశాబ్దాల క్రితమే ప్రభావితమయ్యారు. ఆదివారం అనంతపురం లో కమలమ్మ స్వగృహం లో జరిగిన సంస్మరణ సమావేశంలో న్యాయమూర్తి పాల్గొని కమలమ్మ చిత్ర పటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తన కుటుంబ సభ్యులను సామాజిక సేవకు ప్రోత్సహించిన కమలమ్మ ఆదర్శప్రాయురాలని కొనియాడారు. కాగా సీపీఐ రాష్ట్ర నాయకుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, మల్లికార్జున, జిల్లా నాయకులు సంజీవప్ప, శ్రీరాములు, ఉరవకొండ మాజీ శాసనసభ్యుడు విశ్వేశ్వరరెడ్డి లతో పాటు పలు సంఘాల నాయకులు కమలమ్మకు శ్రద్ధాంజలి ఘటించారు. కమలమ్మ తనయులు దామోదర్, లీలాధర్, నాగరాజు లను పరామర్శించారు.

27న 'గడపగడపకు ప్రభుత్వం

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల గడేకల్ గ్రామపంచాయతీ పరిధిలో ఎన్. తిమ్మాపురం మరియు గడేకల్ గ్రామంలో ఈనెల 27 మరియు 28వ తేదీలలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైసిపి ఇన్చార్జ్ వై.విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగును. కావున మండల వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని విడపనకల్ ఎంపీపీ కరణం పుష్పావతి భీంరెడ్డి, జడ్పిటిసి హనుమంతు, మండల కన్వీనర్ బసన్న, మాజీ సర్పంచులు భీమిరెడ్డి, పంపాపతి, వైయస్సార్ సిపి నాయకులు భరత్ రెడ్డి, తిప్పయ్య, సర్పంచ్ సుశీల ఉమాశంకర్, ఎంపీటీసీ ఓబులేష్, ఉపసర్పంచ్ పార్వతి రాముడు తెలిపారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర-కూడేరు: విద్యుత్ కార్యాలయంలో పనిచేస్తూ శనివారం మృతి చెందిన గురు కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున కోరారు. ఆదివారం ఆయన కుడేరులో విలేకరులతో మాట్లాడుతూ గురు అనే వ్యక్తి కుడేరు లోని విద్యుత్ కార్యాలయంలో కాంట్రాక్టు బేసిగ్గా పనిచేసేవారన్నారు. అనారోగ్య సమస్యలతో ఆయన మృతి చెందడం జరిగిందన్నారు. దీంతోపాటు అతని భార్య కూడా అనారోగ్యంతో కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందింది అన్నారు. దీంతో వారికున్న ఇద్దరు పిల్లలు అనాథలు అవుతారని, వారిని ప్రభుత్వమే మంచి పాఠశాలలో చేర్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు, రమణప్ప, నబి రసూల్, నారాయణప్ప, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పెనుకొండ: ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెనుకొండ పట్టణములో సవితమ్మ కార్యాలయం నందు 2023 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన తెలుగుదేశం పార్టీ రాష్టకార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ, గుట్టురు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, అడదాకులపల్లి మాజీ సర్పంచ్ ప్రసాద్, త్రివేంద్ర నాయుడు, మావ టూరు గోపాల్, బాలజీనాయక్, నాగభూషన, మేకలపల్లి ఆది ఓబులేష్ ,అనంతపురం జిల్లా ఉమ్మడి కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

ప్రజా సంఘాల జేఏసీ డిమాండ్

విశాలాంధ్ర -శింగనమల: మండల పరిధిలోని జూలా కాల్వ గ్రామంలో సర్వే నంబర్ 94-2లో విస్తీర్ణం32-77 ఎకరాల భూమి ఎస్సీలకు సంబంధించినది అయితే అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణాల వారు రాత్రికి రాత్రే చీనిమొక్కలు నాటి భూమిని కబ్జా చేశారని, ఈ భూమిని సర్వే చేయించి మాకు హద్దులు చూపించమని సర్వేయర్ కు చలానా చెల్లించగా వారు శనివారం భూమి మీద కొలతలు కొలచకుండా దళితులను ఇబ్బంది పెడుతున్నారని, సర్వేయర్ తో మాట్లాడుతుండగా పొలంలోని దళితులపై అగ్రవర్ణాలు దాడి చేశారని, గాయపడిన దళితులను ఆసుపత్రిలో చికిత్స కోసం తరలించారని, అంతటితో అగ్రవర్ణాలు కొందరు ఆగకుండా ఎస్సీ కాలనీలో బాధితుల ఇండ్లపై మారణాయుధాలతో వెళ్లి దళితుల ఇళ్లపైరాళ్ల వర్షం కురిపించి ఆస్తి నష్టం చేశారని ఆదివారం దళిత సంఘాల నాయకులు జూలకాల్వ గ్రామాన్ని సందర్శించి బాధితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ పేరుకు మాత్రమే ఎస్సీ నియోజకవర్గం అయినప్పటికీ పెత్తనం అంతా భూస్వాములు అగ్రవర్ణాల చేతిలో ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దళితఎమ్మెల్యే రెడ్ల చేతుల్లో ఇరుక్కుపోయిందని, పెత్తనం అంతా వారి చేతుల్లోనే ఉందని, ఎస్ సి లకు ఏ కోశానా న్యాయం జరగలేకపోతోందని మండిపడ్డారు. ఎస్సీ రిజర్వుడు అయినప్పటికీ ఈ నియోజకవర్గంలోని దళితులపై దాడులు అధికంగా జరుగుతున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గ్రామ ఎస్సీలు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన అధికారులు... జూలా కాల్వ గ్రామంలో ఆదివారం దాడికి గురైనబాధితులను పరామర్శించడానికి ఆర్డీవో మధుసూదన్, డిఎస్పి ప్రసాద్ రెడ్డి, సి ఐ అస్రార్ భాష, తహసిల్దార్ ఈశ్వరమ్మ, సర్వేయర్ గోవిందరాజులు, ఏఎస్ఐ చితంబరి, హెడ్ కానిస్టేబుల్ భాషలు సిబ్బందితో బాధితులను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దాడి చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని బాధితులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు

ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసరాల ధరలు

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు కొనలేని స్థితిలో ఉన్నారని అర్బన్ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. ఆదివారం ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రాజీవ్ కాలనీ పంచాయతీ మరాఠీ కాలనీలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. మరాఠీ కాలనీ ప్రజలు మీరే మా దేవుడని, మాకు స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించారని పేర్కొన్నారు. తాగునీటి సమస్య ఉందని రోడ్డు వేయించాలని అడిగారు. పలువురు మహిళలు పెన్షన్లు కావాలని, వృద్ధులు వేలిముద్ర పడలేదని పెన్షన్లు లేటుగా ఇస్తున్నారని సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని, అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదన్నారు. తాను శాసనసభ్యుడిగా చేసిన అభివృద్ధి మాత్రమే నగరంలో కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని ఈ సందర్భంగా అన్నారు, ఈ ప్రభుత్వ మూడు సంవత్సరాల కాలంలో ఏ ఉద్యోగికి కూడా ప్రతినెలా ఒకటవ తేదీ జీతాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన దోపిడీ సాగుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వానికి ఓటేయాలని, ప్రజల అన్ని సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మారుతి కుమార్ గౌడు రాష్ట్ర కార్యదర్శులు ఆదినారాయణ, దేవరమురళి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ జిల్లా ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు , జిల్లా టి యస్ టి యు సి అధ్యక్షుడు వెంకటెస్ గౌడు, రాష్ట్ర కురబయాదవసమన్వయ కర్త బుల్లే శివబాల, ,కూచిహరి, గుర్రం నాగభూషణ, డాక్టర్ లక్ష్మీప్రసాద్ , టిఎన్టియుసి నగర అధ్యక్షుడు పూల బాషా, బోమ్మినేని శివ, గంగవరం బుజ్జి, బోయరాము సున్నం శ్రీనివాసులు, వరలక్ష్మి, బెస్తపవన్, ఆటో మూబారక్, వద్దే మురళి, శోభ, ఆటో శంకర్, జిలాన్ భాష, నబి రసూల్ ,అశోక్ ,షాదిక్ వలి, రాంబాబు, కృష్ణమూర్తి ,పాల్గొన్నారు.

గుండె పోటుతో వైసీపీ కార్యకర్త మృతి

విశాలాంధ్ర-నల్లచేరువు రూరల్: మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీకి చెందిన వైకాపా కార్యకర్త అగ్గిరి లక్ష్మీనారాయణ ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే పివి. సిద్దారెడ్డి రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ మొత్తంను జడ్పీటీసీ అనితావిశ్వనాథ్ రెడ్డి. సర్పంచ్ పంచరత్నమ్మ, చేతులు మీదుగా మృతుని కుటుంబసభ్యులకు అందించారు. లక్ష్మీ నారాయణ మృతి పార్టీకి తీరనిలోటుని, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దశరథ నాయుడు, కో.ఆప్షన్ సభ్యురాలి భర్త బట్టి హైదర్ వలీ, మైనార్టీ నాయకులు నజీర్, రామంజినేయులు, రఫీ, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమంలో ముస్లిం సోదరులు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి హాజరత్ ఇమామ్ఏ ఖాసీం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో ఆదివారం సంస్థ చైర్మన్ ముత్తం ఖాసీం వలి, ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ తమ సంస్థ పేదలు, ఆనాధలు, వృద్దుల సేవలు కోసం ఏర్పాటు చేశామని అందువల్ల ఈ సేవా కార్యక్రమం చేపడుతున్నామని ఆయన అన్నారు. తమ సంస్థ వార్షికోత్సవ శుభ సందర్భంగా గొట్లూరు అనాధ ఆశ్రమం నకు బియ్యం, వంట సరుకులు అందజేశా మన్నారు. చలికాలం సందర్భంగా వృద్దులకు దుప్పట్లు పంచి పెట్టా మనీ తెలిపారు తదుపరి. అన్నదానం కార్యక్రమం చేపట్టారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం తో పాటు రానున్న నూతన సంవత్సరం శు భాకాంక్షలు కూడా ముందుగా వృద్దులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఇంకా ఎస్. టైలర్ రఫీ, ఎస్. ఖాజా హుసేన్, ఎస్. అహ్మద్, ఎస్. బాబా ఫకృద్దీన్, ఫట్ ఫట్ బాబా వలి, ముబారక్,ఎస్. జిలాని, సయ్యద్ యూసుఫ్, ఈసుఫ్, షేక్ ఇసాక్, ఖాసీం వలి, ఎమ్. మోహన్, టి. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు ఇవే చివరి ఎన్నికలు

విశాలాంధ్ర-మడకశిర: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికలే చివరి ఎన్నికలని రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలియజేశారు. ఆదివారం కళ్ళుమరి సర్పంచ్ గంగమ్మ నాగరాజు ఆధ్వర్యంలో గ్రామంలో ఇద్దేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి తో పాటుగా ఐదు మండలాల పరిధిలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. జగన్ పాలన వద్దు చంద్రబాబు ముద్దు కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు అంటూ గ్రామంలో గడప గడపకు తిరిగి ర్యాలీలో నినాదాలు చేశారు. కళు ్ళమరి గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు వివిధ రకాల పూలు చల్లి హారతులతో ఘన స్వాగతం పలికారు. పలు వీధుల్లో తెదేపా నాయకులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపడుతున్న వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ,మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ,కల్లుమర్రి సర్పంచ్ నాగరాజు,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు భక్తర్,జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు మంజునాథ్,జిల్లా వీరశైవ అధ్యక్షుడు దుర్గేష్, పట్టణ అధ్యక్షుడు మనోహర్,కన్వీనర్ మద్దనకుంటప్ప,దాసిరెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ కన్నా,జిల్లా నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు రామాంజినేయులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు.కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పేద ప్రజలకు వైద్యం అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పేద ప్రజలకు వైద్యం అందించడమే శ్రీ చౌడేశ్వరి దేవి దేవాలయ అభివృద్ధి సంఘం యొక్క ముఖ్య లక్ష్యమని సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేశులు (చిట్టి) పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ చౌడేశ్వరి దేవాలయం యొక్క ఆవరణములో 83వ ఉచిత వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి వైద్యులైన డాక్టర్ వివేకుల్లయప్ప, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సాయి స్వరూప్, డాక్టర్ జైదీపునేత, డాక్టర్ మహేష్ సిన్హా లు వైద్య చికిత్సలను అందజేశారనీ తెలిపారు. అదే విధంగా శిబిరా దాతలుగా పాలగిరి నాగభూషణం, తల్లి కీర్తిశేషులు పాలగిరి సుశీలమ్మ, భార్య నాగలక్ష్మిల జ్ఞాపకార్థం ఈ శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. మొత్తం ఈ శిబిరానికి 300 మంది రోగులు పాల్గొనడం జరిగిందని వారందరికీ నెలకు సరిపడా మందులను కూడా ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బంధనాదం చిన్నికృష్ణ, కోశాధికారి బివి రమణ, సభ్యులు బండి నాగరాజు, అశ్వర్థ నారాయణ, రాధాకృష్ణ ,డాక్టర్ విజయ్, భాస్కర్, మేకల శివయ్య, బండి ఆంజనేయులు, గుద్దిటి జ్ఞానప్ప తదితరులు పాల్గొన్నారు.

కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని 25వ వార్డు పరిధిలోగల బెస్త రామకృష్ణ భార్య బెస్త రాజమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. కుటుంబ సభ్యులు 25వ వార్డు కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్ కు సమాచారాన్ని అందించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు కౌన్సిలర్ మృతి చెందిన కుటుంబానికి పదివేల రూపాయలను నగదును అందజేశారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి కూడా ఆర్థిక సహాయం వచ్చే విధంగా త్వరితగతిన చర్యలు చేపడతానని కౌన్సిలర్ వెంకటేష్ తెలిపారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని స్థానిక బిసి బాలికల హాస్టల్ ను ఏ.ఐ.ఎస్.ఎఫ్. విద్యార్థి నాయకులు ఆదివారం తనిఖీ చేశారు. మధ్యాహ్నం విద్యార్థినీలు భోజనం చేస్తున్న సమయంలో వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అదేవిధంగా త్రాగునీరు విద్యార్థినీలకు సరిగా అందడం లేదని బీసీ హాస్టల్ వార్డెన్ నారాయణమ్మను విద్యార్థి నాయకులు వివరణ కోరగా హాస్టల్ వార్డెన్ నారాయణమ్మ విద్యార్థినిలకు త్వరలో ఫిల్టర్ వాటర్ కల్పిస్తామని తెలపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు శివ కుమార్, దేవేంద్ర నాయక్, ఉదయ్ కుమార్, ఓం శేఖర్, గణేష్, రామచంద్ర పాల్గొన్నారు.

మహిళా మృతదేహం వెలికితీత

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధి లోచర్ల గ్రామ సమీపంలోనే హంద్రీనీవా కాలువలో శనివారం రాత్రి గుర్తుతెలియని మహిళా శవాన్ని గుర్తించారు. రాత్రి చీకటి పడడంతో ఆదివారం ఉదయం సంఘటనా స్థలానికి పోలీసులు, రెవిన్యూ అధికారులు శవాన్ని బయటకి తీశారు. ఈ మహిళకు 25 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు ఉంటుందని, ఆ మహిళ పింకు కలర్ ప్యాంటు, గోధుమ కలర్ డ్రెస్సు ధరించిందన్నారు. ఈమా వారం రోజుల కిందటం ఈ కాలువలో పడినట్టు తెలుస్తుంది. ఈ శవం కుళ్ళిపోయి దుర్వాసన వస్తున్నందున బయటకు తీయడానికి కూడా ఇబ్బంది పడ్డారు. ఎక్కడైనా ఇటీవలే మహిళ తప్పిపోయి ఉంటే కొత్తచెరువు పోలీస్ స్టేషన్ ని సంప్రదించాలని ఆయన తెలిపారు. శవానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగన్న తెలిపారు.

కబడ్డీ విజేత బుక్కపట్నం జట్టు

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలో గత రెండు రోజులుగా జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ నందు బుక్కపట్నం జట్టు విజేతగా నిలిచింది. సత్య సాయి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలలో శనివారం కదిరి, బుక్కపట్నం జట్లు ఫైనల్ మ్యాచ్ నందు తలపడగా బుక్కపట్నం జట్టు విజేతగా నిలిచి మొదటి బహుమతి అందుకుంది అదేవిధంగా రెండవ స్థానంలో కదిరి మూడవ స్థానంలో గోరంట్ల జట్లు నిలిచాయి. ఎస్సై నరసింహుడు, సర్పంచ్ నాగలక్ష్మి రాజు , గ్రామ పెద్దలు, లక్ష్మీనారాయణ , వెంకటేష్ , మధుసూదన్ రెడ్డి పి ఈ టి లు, వెంకటేష్ నాయక్ , నాగరాజు , రామకృష్ణ, నాయకులు సామకోటి ఈశ్వరయ్య, శివ , నాగరాజు , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర- పెనుకొండ : పట్టణంలోని దర్గాపేటలో నాసిరకంగా జరుగుతున్న డ్రైనేజీ పనులను ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు , నియోజకవర్గ ఇన్చార్జి బికె.పార్థసారథి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జర్మన్ టెక్నాలజీ పేరుతో ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీలు అడుగు కూడా లేవని , కనీసం మురుగునీరు వెళ్ళేందుకు నాలుగైదు అడుగుల కాలువలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గం స్థాయి నాయకులు, మైనార్టీలు పాల్గొన్నారు.

చేనేతలకు సమన్యాయం చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: చేనేతలకు అన్ని రంగాలలో సమన్యాయమే ఉండాలని ప్రముఖులు దేవి ప్రకాష్, చింతా నాగరాజు, శేషయ్య నేత, రాపోలు జగన్, జయశ్రీ , గడ్డం పార్థసారథి, కృష్ణమూర్తి, భుజంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణములోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో సమస్త చేనేత ఉద్యోగులు, వృత్తి నిపుణులు, విద్యావంతులు, మేధావుల ఆత్మీయ సమావేశమును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ సమస్త చేనేతల చైతన్యం, ఐక్యత, అభివృద్ధి లక్ష్యంగా, చేనేత కళాకారులకు చేత నిండా పని, పనికి తగిన వేతనం, చేనేతల సామాజిక గౌరవం ఉండాలని తెలిపారు. చేనేతలకు తగిన వేతనంతో పాటు వారికి సామాజిక గౌరవాన్ని కూడా కల్పించాలని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశము అందరినీ ఎంతగానో సంతోషానికి గురి చేసిందని తెలిపారు. అనంతరం ఎంతో ప్రాముఖ్యత కలిగిన శ్రీరామ కోటి పట్టు వస్త్రం తయారు చేసిన నాగరాజు కళాకారున్ని ఘనంగా సన్మానించారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పుట్టపర్తి : శాంతి ప్రేమలకు ప్రతీకగా నిలిచిన క్రిస్మస్ వేడుకలు క్రిస్టియన్లు ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం ప్రశాంతి గ్రామ్, ఎనుములపల్లి, కర్ణాటక నాగేపల్లి లోని చర్చిలలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యేసు సందేశాలని వినిపించారు. సాటి మానవుల పట్ల శాంతి ప్రేమను పంచి యేసు కృప పొందాలని వివరించారు. ఈ సందర్భంగా ఆయా చర్చిలలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఒకరికి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకలు సందర్భంగా ప్రశాంతి నిలయంలో సాయి కుల్వంత్ హాలు లో విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. పలువురు క్రిస్టియన్లు సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. సాయంత్రం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ధర్మవరంటౌన్: పట్టణంలోని చర్చిలలో ఆదివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మార్కెట్ వీధిలో గల ఎస్సై యు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయం పక్కన గల షాలేము ప్రార్థనా మందిరంలో ఫాస్టర్ ఏలియాజర్ యేసు రత్నం యొక్క కేకును కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. దుర్గా నగర్ లో గల ఎల్ఈఎఫ్ చర్చిలో పాస్టర్ మేషక ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సంఘ పెద్దలతో పాటు కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను తెలియజేశారు. పట్టణంలోని హెూలీ లైట్ చర్చిలో ఫాదర్ మల్లెల రమేష్ బాబు ప్రత్యేక ప్రార్థనలు అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి ఎర్రగుంట లోని కింగ్ ఆఫ్ కింగ్స్ గాస్ పాల్ చర్చిలో పాస్టర్ గ్రేస్య, సంఘ పెద్దలు కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకున్నారు. రైల్వే క్వార్టర్స్ లో గల ఎస్టీ. ఆంధ్రూ స్ క్యాథలిక్ చర్చిలో పాస్టర్ పసల జోసెఫ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తొలుత కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన తర్వాత ఇంటింటికి వెళ్లి ఏసు పుట్టుక గూర్చి తెలియజేశారు. తదుపరి రైల్వే స్టేషన్ లోని యాచకులకు అనాధలకు బెడ్ షీట్లు పంపిణీ చేశారు.

కొత్తచెరువు: కొత్తచెరువు లో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. అలాగే పట్టణంలో ఉన్న చర్చలలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆదివారం చర్చలలో పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనేకమంది క్రైస్తవులు ఈ ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు. అనంతరం కేకులు కట్ చేసి భోజనాలను ఏర్పాటు చేసి అందరికీ పంపిణీ చేశారు. గొప్పతనం గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ లు పాల్గొన్నారు.

చిలమత్తూరు: మండల కేంద్రంలో ఫ్రెండ్స్ ఆఫ్ పీస్ చర్చిలో ఆదివారం అంగరంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలు పాస్టర్ హనోక్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, సంతోషం, త్యాగం, ప్రేమ, కరుణకు తార్కాణంగా మనమంతా కులం, మతం, ప్రాంతం, రాజకీయాలకు అతీతంగా క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకుంటాము. క్రీస్తు జీవన గమనం, నేటికీ అందరికీ ఆచరణీయం.

సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంతటి సహనం, అవధుల్లేని త్యాగం, శాంతియుత జీవనం వంటివి మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహెూన్నత సందేశాలు. క్రీస్తు బోధనలు ఎప్పటికీ మనుషులందరినీ మంచి మార్గంలో నడిపిస్తాయి. క్రీస్తు సందేశాన్ని అర్థం చేసుకుని అంతా ఐకమత్యంతో మెలుగుతూ.. ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవరచుకోవాలి అంటూ కొనియాడారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున క్రైస్తవ మతస్తులు పాల్గొన్నారు.

సికేపల్లి: రాప్తాడు నియోజకవర్గం సికేపల్లి మండలం లోని పలు చర్చలలో క్రిస్మస్ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఉన్న చర్చిలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మేడాపురం, నామాల బసంపల్లి, ఎస్ ఎస్ గేటు, వెంకటం పల్లి తదితర గ్రామాలలో క్రిస్టియన్స్ సోదర సోదరీమణులు చర్చలలో ప్రార్థనలలో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

పెనుకొండ: పెనుకొండ పట్టణంలో ని చర్చ్ వద్ద క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసిన తెలుగుదేశం పార్టీ రాష్టకార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ. మాట్లాడుతూ శాంతి ప్రేమ అనేవి మనిషిని మనిషిగా మార్చుకోవాలని, లోకానికి తెలియజేసిన ఆయన ఈ లోకానికి ఆదర్శమని, క్రీస్తు సందేశం ప్రపంచ శాంతికి మూలమని ,తెలియచేశారు. అనంతరం అక్కడికి విచ్చేసిన క్రిస్టియన్ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శు భాకాంక్షలు తెలియజేసి, అనంతరం క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంధ్రూస్ ఇంటిలో కేక్ కట్ చేసి ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్న మాజీ సర్పంచ్ ప్రసాద్ , త్రివేంద్ర నాయుడు,మాజీ వైస్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం , మావుటూరు గోపాల్, బాబుల్ రెడ్డి నాగభూషన,ఓబులేష్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా హలకూరు కాంతరాజు జన్మదినం

విశాలాంధ్ర - అగళి : నియోజకవర్గ వక్కలిగా సంఘం గౌరవ అధ్యక్షులు సీనియర్ వైకాపా నాయకులు హలకూరు కాంతరాజు జన్మదిన వేడుకలను అభిమానులు వక్కాలిగుల కులస్థులు నడుమ ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 5 మండలాల నుంచి అధిక సంఖ్యలో కులాలతీతంగా పార్టీలాకతీతంగా వేడుకల్లో పాల్గొని కాంతరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా వక్తలు మాట్లాడుతూ కాంతరాజు సమాజసేవకులు ఆపద సమయం లో ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకొంటున్నారని కొనియాడారు. 2017 లో అగళి మండలంలో నిర్వహించిన వక్కలిగా బహిరంగ సమావేశం లో మడకశిర లో నిర్మించే వక్కలిగా సముదాయ భవన నిర్మాణానికి తన వంతు 25 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందిస్తానని, ప్రకటించిన మేరకు అయన పుట్టిన రోజు వేడుకల సందర్బంగా మొదటి విడతగా 10 లక్షలు చెక్ ను అందించారని తెలిపారు. ఈసందర్బంగా రూ 10 లక్షల చెక్ ను

నియోజకవర్గ వక్కలిగా సంఘం అధ్యక్షులు రోళ్ల జడ్పీటీసీ అనంతరాజు కు అందజేశారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న, వక్కలిగా సంఘం అధ్యక్షులు అనంతరాజు, రాష్ట్ర వక్కలిగా సాధికార కన్వీనర్ వి ఎం పాండురంగప్ప, మాజీ జడ్పీటీసీ జిబి శివకుమార్, మండలపార్టీ కన్వీనర్ మహీంద్రా, ఎంపీపీ రేణుక కామరాజు, నాయకులు తిప్పేస్వామి, నటరాజ్, కోడిపల్లి కామరాజు, సతీష్, శివన్న, అభిమానులు భోజరాజు, శ్రీ పవన్ లు కాంతరాజు కు శాలువా కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా వాజిపేయి జయంతి

విశాలాంధ్ర - అగళి : భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు మొట్టమొదటి జాతీయ అధ్యక్షులు సుపరిపాలన అందించిన మహా నాయకులు భారతరత్న భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజిపేయి 98వజన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకొన్నారు. ఈసందర్బంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఇందులో భాగంగా అమిదాలగొంది లోని శ్రీవేంకటేశ్వర వృద్దాశ్రమంలో కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ చంద్రశేఖర్ నాయకత్వంలో వృద్దులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షులు నాగరాజు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డరంగేగౌడ్, ఆర్.వి.కె.గుప్తా, శ్రీకాంత్, రవీంద్ర, ప్రభాకర్, విరుపాక్షి, నరసింహులు, బాణుడస్‌రెడ్డి, పెన్నప్ప, హనుమంతు, నరాజగౌడ్, మహిళమోర్చా నాయకులు సుకన్యమ్మ, కావ్య, మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారత రత్న అవార్డు గ్రహీత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్పేయి 98వ జయంతి సందర్భంగా ఆయన ముదిగుబ్బ మండల బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించడం జరిగిందిజ ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమల ప్రకాష్ నాయుడు, పసుపులేటి వెంకటేష్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు చాంద్బాషా, సుబ్బయ్య, జనాయకులు పాల్గొనడం జరిగింది.

ఐక్యమత్యంతోనే హక్కుల సాధన

విశాలాంధ్ర-పెనుకొండ: ఈడిగలు ఐక్యమత్యంతో పోరాటం చేస్తే మన హక్కులు సాధన సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్సీ కేతఈ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈడిగ సాధికార కమిటీ ప్రమాణ స్వీకారం ఉత్సవ కార్యక్రమం శనివారం పెనుకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి కే పార్థసారథి, కేతఈ ప్రభాకర్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత, మీడియా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్ లు పాల్గొన్నారు. జిల్లా పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ఈడిగ కులస్తులు గీత కార్మికులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలించారు. ముందుగా పట్టణంలోని దర్గా కూడలి నుంచి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు ఈడిగ కులస్తులు, గీత కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జై గౌడన్న, జై జై గౌడన్న, ఈడిగ కులస్తుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన సభాకు జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర గౌడ్ అధ్యక్షత వహించారు. ఈడిగ సాధికార కమిటీ కన్వీన ర్ నీళ్ల రమణ, డైరెక్టర్ల చేత బి.కె పార్థసారథి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ ఈడిగల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే అన్నారు. బీసీలను రాజకీయంగా గుర్తించి ఉన్నత పదవులను ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ఈడిగలను అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తారన్నారు ఐక్యమత్యంతోనే తమ డిమాండ్ల సాధన సాధ్యమవుతుందన్నారు. ఈడిగ కులస్తుల అభివృద్ధికి ఐక్యమత్యం చేయడం కోసం లేకుండా కృషి చేస్తానని యువ నాయకుడు జగలేటి మహేష్ గౌడ్ పేర్కొన్నారు. 5 ఉప కులాల అబ్జర్వర్ జయప్రకాష్ నారాయణ తాత, మాజీ జెడ్పిటిసి చిన్నప్పయ్య, మాజీ ఎంపీపీ ఆదినారాయణ, భూతరాయప్ప, రామన్న, నరసింహమూర్తి, రామగిరి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, లేపాక్షి మండల పార్టీ కన్వీనర్ జయప్ప, జగలేటి శ్రీనివాసులు, లావణ్య, చోళే మరి హరినాథ్ గౌడ్, అనసూయమ్మ, గోపి పురుషోత్తం గౌడ్, రామాంజనేయులు, మనోహర్, పవన్ కుమార్, మారుతి, శ్రీరాములు, అశ్వర్థప్ప ఈడిగ కులస్తులు గీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని మరసలపల్లి గ్రామ సమీపంలో ఆదివారం వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది, ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాలు నవీన్ కుమార్ (24) తండ్రి అశ్వర్తప్ప, మిట్టేమర్రి గ్రామం, బాగేపల్లి తాలూకా చిక్కబలాపురం జిల్లా కు చెందిన ఇతను చెడు అలవాట్లకి బానిసై మరియు మధ్యానికి అలవాటు పడి అమ్మమ్మ వాళ్ళ గ్రామమైన మొరసలపల్లి కి వచ్చి, అక్కడ నుంచి మాదిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో గంగమ్మ గుడి దగ్గర వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆ గ్రామస్తు లు ఫిర్యాదు ఇవ్వగా, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

టీడీపీని ఆదరించండి

విశాలాంధ్ర - అగళి : రానున్నా ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నీ ఆదరించాలని జడ్పీటీసీ ఉమేష్ కన్వీనర్ కుమార్ స్వామి తెలిపారు. అగలి మండలం లోని కోమరేపల్లి గ్రామ పంచాయతీ లో ఆదివారం రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడంలో విఫలమైన జగన్ ప్రభుత్వాన్ని కి రానున్న ఎన్నికల్లో గుణపాఠం నేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలం క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, మాజీ ఎంపీపీ బసవరాజు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ జయప్ప నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, మండలం బిసి సెల్ అధ్యక్షుడు రాజగోపాల్, మాజీ సర్పంచ్ పుట్టప్ప నింగప్ప పంచాయతీ జనరల్ సెక్రటరీ నరసింహ మూర్తి కిస్టర్ ఇంచార్జ్ గురునాథ్, రంగానాథ్, వీరేష్, ఎస్ సి సెల్ అధ్యక్షుడు భీమారాజ్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గురుమూర్తి, నాగప్ప, ఈశ్వరప్ప, కేంచప్ప, దేవరాజు, దాసప్ప, గురునాథ్, రంగప్ప, షేకరప్ప, ముద్దవన్నప్ప, రామచంద్రప్ప, బూత్ ఇంచార్జ్ లు గిరీష్, మారుతి, మణికంఠ, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

యాచకులకు అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణానికి వివిధ గ్రామాల నుండి సంతకు వచ్చిననటువంటి గ్రామీణ ప్రజలకు యాచ కులకు శ్రీకృష్ణదేవ రాయల సర్కిల్ వద్ద ఉన్నటువంటి అయ్యప్ప స్వామి గుడి వద్ద భగవాన్ బాబా వారి యొక్క చిత్రపటం ఉంచి హారతులిచ్చి 200 మందికి నారాయణ సేవలో భాగంగా భోజన సౌకర్యాన్ని, వాటర్ పాకెట్లను అందజేసినారు. సహకారం అందిం చిన వారికి వీరి కుటుంబ సభ్యులకు మరియు సేవలో పాల్గొన్న వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలను సత్యసాయి తాలూకా అధ్యక్షులు శంకర్ తెలిపారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నాట్య విద్యార్థులు నమోదు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: సత్య సాయి జిల్లాలోని హిందూపూర్ వాల్మీకి భవనంలో అభిజ్ఞ నృత్యాలయ వారు ఆదివారం నిర్వహించిన నాట్య కార్యక్రమంలో ధర్మవరం పట్టణానికి చెందిన లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ ,కమలా బాలాజీ శిష్య బృందం 17 మంది పాల్గొని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందని నాట్య కళాకారుడు బాబూ బాలాజీ తెలిపారు. ఇందులో రామలాలిత్యా, సర్వశ్రీ ,జోష్న, సంస్కృతి, ప్రణతి, ప్రేమ వెన్నెల, వైష్ణవి, శ్రీ వైష్ణవి, సహస్ర, లాస్య ,సిద్ధి ధాత్రి, తీర్థన, హృషిత, అశ్విని, ఉదయశ్రీ, హర్షిని, ప్రియా, విశ్లేష, పాల్గొని రికా ర్డులను సాధించడం పట్ల గురువులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.